మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# తీరు మారలె..!

- సీఎం సొంత మండలంలో ఏసీబీ దాడులు
- పట్టుబడ్డ విద్యుత్ లైన్‌మెన్
- రూ.20వేల డిమాండ్... రూ.15వేలతో ఒప్పందం



పట్టుబడ్డ లైన్‌మెన్ నాగేందర్

**వంగూరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త:** ప్రతినిత్యం అమాయకమైన రైతులు ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న తరుణంలో అధికారులు తమ చేతులు తడపనిదే పనులు చేసేది లేదని కాలయాపన చేస్తూ ప్రజల రక్తాన్ని జలగల్లా పిలుస్తూ పిప్పి చేస్తుంటే అవినీతి నిరోధక శాఖ అధికారులు ఎప్పటికప్పుడు ఎక్క డో ఒకచోట ముడుపులు చెల్లిస్తూ నేరుగా పట్టుకొని పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి కటకటాల వెనక్కి పంపిస్తున్న కూడా అధికారులలో మాత్రం అవినీతి మారలేదనడానికి నిదర్శనం వంగూరు మండలంలో ఏసీబీకి పట్టుబడ్డ సంఘటన. మంగళవారం వంగూరు మండల కేంద్రం లోని విద్యుత్ శాఖ కార్యాలయంలో మహబూబ్‌నగర్ అవినీతి నిరోధక శాఖ డిఎస్పి బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన దాడుల్లో లైన్‌మెన్ నాగేంద ర్ 15వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా నేరుగా ఏసీబీ అధికా రులు దాడులు చేసి పట్టుకున్న సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని మాచినోనిపల్లి గ్రామానికి చెందిన రైతు రాజు తన వ్యవసాయ పొలంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసుకున్నం దుకు అవసరమైన డీడీలు అధికారులకు అందించడంతో ట్రాన్స్ఫార్మర్ మంజూరు అయ్యింది. మంజూరైన ట్రాన్స్ఫార్మర్‌ను రైతు పొలంలో ఏర్పాటు చేసేందుకు సంబంధిత లైన్‌మెన్ నాగేందర్ 20వేల రూపాయలు డిమాండ్ చేయడంతో రైతు రాజు అన్ని డబ్బులు ఇవ్వలేనని 15వేల రూపాయలకు రాజు కుదుర్చుకొని ఒప్పందం ప్రకారం మంగళవారం లైన్‌మెన్ నాగేందర్‌కు డబ్బులు ఇవ్వాల్సి ఉంది. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం డిడిలు అందించిన తర్వాత ఎలాంటి డబ్బులు ఇవ్వకుండా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఉన్నప్పటికీ అధికారులకు ఎందుకు డబ్బులు ఇవ్వాలని మహబూబ్‌నగర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దాంతో పథకం ప్రకారం ఏసీబీ అధికారులు రైతు రాజుతో రూ.15వేలను లైన్‌మెన్‌కు అందించే విధంగా ఏర్పాట్లు సిద్ధం చేశారు. రైతు రాజు లైన్‌మెన్‌కు డబ్బులు ఇస్తున్నసమయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి పట్టుకొని తమ ఆధీనంలోకి తీసుకు న్నారు. పట్టుబడిన లైన్‌మెన్‌పై కేసు నమోదు చేసి బుధవారం కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎసిబి మహబూబ్‌నగర్ డిఎస్పి బాలకృష్ణ తెలిపారు.

## ఇండ్ల లబ్ధిదారుల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తాం

**అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ**



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

**ఉప్పునుంతల, అక్టోబరు 14 ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలను త్వరలోనే పరిష్కారం జరుగుతుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సూచించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలపై సమీక్ష నిర్వహించారు. మండలాల్లో నిర్మించుకున్న లబ్ధిదారుల వివరాలు, ఎంతమందికి ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు వచ్చాయని ఆరా తీశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు త్వరలో వచ్చేలా కృషి చేస్తానని, నూతనంగా నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హౌసింగ్ అధికారులతో మండలాల వారిగా వివరాలు సేకరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యం చేయకుండా అధికారులు కృత్త నిశ్చయంతో –మిగతా4లో..

# సంక్షేమంపై దృష్టి సారించండి

- బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి చర్యలు
- ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క





వీసీలో పాల్గొన్న కలెక్టర్ విజయేంద్ర బోయి, మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 14 ప్రభాతవార్త:** బెస్ట్ అవలేబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖల అధికారులతో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం కింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలు తీరును పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారంపై ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యాబోధన కొనసాగించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని బెస్ట్ అవలేబుల్ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షించాలని, ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్ధన్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిణి సునీత, డిఈఓ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి

## రేపు పీయూకు గవర్నర్

- నాల్గో స్నాతకోత్సవానికి హాజరుకానున్న జిష్ణు దేవ్ వర్మ ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 14 ప్రభాతవార్త:** ఈనెల 16న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మహబూబ్‌నగర్‌లోని పాలమూరు విశ్వవిద్యాలయ నాల్గవ స్నాతకోత్సవానికి, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే జిల్లా అధికారుల సమావేశం, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశం కార్యక్రమానికి హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గవర్నర్ పర్యటన పై అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి బాధ్యతలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర గవర్నర్ ఈ నెల 16న ఉదయం 11 గంటలకు మధ్యాహ్నం 12.30 గంటల వరకు మహబూబ్ నగర్ పాలమూరు యూనివర్సిటీ చాన్సలర్ గా స్నాతకోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 2.10 గంటల నుండి 2.45 గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్, టి.బి.అధికారులతో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులతో సమావేశం నిర్వహించనున్నారు. తర్వాత 2.45 గంటలకు రచయితలు, కళాకారులు, ప్రముఖులతో ముఖాముఖి లో పాల్గొంటారని తెలిపారు. గవర్నర్ పర్యటనకు అధికారుల పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రోటోకాల్ ఏర్పాట్లు ఆర్‌డిఓ, తహశీల్దార్, బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ అదనపు ఎస్.పి., స్టాల్‌ల ఏర్పాట్లు డి.ఆర్.డి ఓ.,మెప్మా పి.డి, దయాస్,సౌండ్ సిస్టం ఏర్పాట్లు మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, మెడికల్ శాఖ 108, మెడికల్ టీమ్ అంబులెన్స్, విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరా, సాంస్కృతిక కార్యక్రమాలు జిల్లా విద్యా శాఖాధికారి ,అగ్నిమాపక వాహనం అగ్నిమాపక శాఖ అధికారి పక్కా ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అదనపు ఎస్.పి. ఎన్.బి.రత్నం పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి

## ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**నారాయణ పేట, అక్టోబరు 14 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని బెస్ట్ అవలేబుల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక-ప్రణాళిక ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సూచించారు. ఆయన సాంఘిక గిరిజన మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులు సమావేశం నిర్వహించారు. జిల్లాలోని బెస్ట్ అవలేబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, డిపిఆర్ఓ రషీద్ పాల్గొన్నారు.




వీసీలో పాల్గొన్న నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

## నేడు ఆత్మకూర్‌కు మంత్రి వాకిటి శ్రీహరి



**ఆత్మకూర్ అక్టోబర్ 14, ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణానికి బుధవారం రోజు రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి వస్తున్నట్లుగా ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా విలేకరులకు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం రోజు ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర మంత్రి మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆత్మకూరులో జరగనున్న అనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి సమావేశం నిర్వహించబడుతుందని ఈ సమావేశానికి ఉమ్మడి ఆత్మకూరు మండలాలకు చెందిన పార్టీ కార్యకర్తలు నాయకులు విధిగా హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆత్మకూరులో జరగనున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులను ఎన్నుకోబడుతుందని తద్వారా పార్టీ భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలకు రూపకల్పన చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న ఎస్పీ జానకీ

## ప్రతి కేసులో పారదర్శకత తప్పనిసరి

- పెండింగ్ ఎఫ్ఆర్ఐలు పూర్తి చేయాలి
- ప్రతివారం నివేదిక సమర్పించాలి
- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 14 ప్రభాతవార్త:** మన ప్రధాన లక్ష్యం ప్రజలకు భద్రత, న్యాయం, నమ్మకం కల్పించడం.. ప్రతి పోలీసు స్టేషన్ స్థాయిలో పారదర్శకత, క్రమశిక్షణ, సమయపాలన ఉండాలని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి. జానకి జిల్లా పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సూచనలను సంక్షిప్తంగా వివరిస్తూ, జిల్లా పోలీసు వ్యవస్థలో వాటి అమలు కోసం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ ప్రతి విభాగం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తూ నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ ఉన్న వాటిని ప్రాధాన్యతగా అమలు చేసి, ప్రతి వారానికి నివేదిక సమర్పించాలన్నారు. సీసీ టీఎన్ఎస్ అప్‌డేట్స్ సమయానికి నమోదు చేసి, పెండింగ్ ఎఫ్ఐఆర్‌లు, చార్జీషీట్లు పూర్తి చేయాలన్నారు. రోడ్ ఆక్సిడెంట్ల కారణాలను లోతుగా విశ్లేషించి, మద్యం సేవించి వాహనాలు నడపడం, నిర్లక్ష్య డ్రైవింగ్ వంటి అంశాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. ప్రతి సర్కిల్ స్థాయిలో రోడ్ సేఫ్టీ టీమ్స్ ఏర్పాటు చేసి, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలి. సస్పెక్ట్స్, రౌడీ షీట్స్ను పునర్విమర్శించి, తిరిగి క్రిమినల్ కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులు, మిస్సింగ్ వ్యక్తులు, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి కేసు నందు న్యాయం జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలతో సమన్వయం కొనసాగిస్తూ, ప్రజా పోలీసింగ్ బలపరచాన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీసీఆర్బీ డీఎస్పీ రమణా రెడ్డి, ఏవో రుక్మిణి భాయ్, సిసిఎస్ ఇన్స్పెక్టర్, ఐటి సెల్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్‌ల ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది తమ తమ కార్యాలయాల నుండి వీసీ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

# ఏఐసీసీ అబ్జర్వర్ల నిర్ణయానికే కట్టుబడి ఉంటాం

**అధ్యక్షుడు ఎవరైనా అందరం కలిసి పని చేస్తాం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, అక్టోబరు 14 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని ఎంపికలో వనపర్తి జిల్లాకు అబ్జర్వర్లు నియమింపబడ్డ వ్యక్తుల నిర్ణయానికి కట్టుబడి అధ్యక్షుడు ఎవరిని ఎన్నుకున్న తాము కలిసికట్టుగా పని చేయనున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని దాక్ష లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సంఘతాన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వర్యులు ఏఐసీసీ అబ్జర్వర్ నారాయణ స్వామి, మాజీ ఎమ్మెల్సీ అలీఖాన్, బొజ్జ సంధ్యారెడ్డి, కోటేశ్వరరావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డితో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎంతో చక్కటి పరిపాలన చేస్తుందని పేర్కొన్నారు. భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్ర ఫలితంగానే మేమెంత మాకెంత అనే నినాదంతో బిసి, ఎస్సి రిజర్వేషన్లను కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా అమలు పరచుతుందని ఎమ్మెల్యే తెలిపారు. డిసిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి ఎన్నిక ప్రజాస్వామ్యంగా ఉండాలని ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను పరిగణంలోకి తీసుకొని సమర్థవంతుడైనటువంటి డిసిసి అధ్యక్షుని ఎన్నుకునేందుకు నేడు మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామిని కాంగ్రెస్ పార్టీ నియమించడం గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్యే తెలిపారు. సముద్రం లాంటి కాంగ్రెస్ పార్టీలో చిన్న చిన్న తగాదాలు ఉండడం సహజమేనని మనందరం వీటిని పరిగణలోకి తీసుకోకుండా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడమే విజన్ గా ముందుకెళ్లాలని అందుకోసం అందరం కలిసికట్టుగా పని చేయాల్సి వస్తుందని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. వనపర్తి నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో నవంబర్ 30 కంటే ముందు కాంగ్రెస్ పార్టీలో ఉన్న కాంగ్రెస్ వాదులకు మాత్రమే బీఫాంలో లభిస్తాయని అందుకు స్థానిక ఎమ్మెల్యేగా తాను రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి కలిసికట్టుగా పనిచేసే ప్రతి ఒక్కరికి బీఫాంలో అందించి గెలిపించుకుంటామని ఆయన అన్నారు. అక్షింతల పార్టీ అయిన బిజెపి ప్రజలను మోసం చేస్తుందని జీఎస్టీని తగ్గించామని చెప్పేవాళ్ళు గత ఎనిమిది సంవత్సరాలుగా దోచుకున్న డబ్బును ప్రజలందకు పెంచాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, మహిళా అధ్యక్షురాలు శైలతా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ బాదావత్ సంతోష్‌కు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

## ప్రాణాలు కోల్పోతున్నాం..

- వ్యవసాయ పనులు చేసుకోలేక పోతున్నాం..
- నది దాటే క్రమంలో ప్రమాదాలు..
- పూర్తికాని టెండర్ ప్రక్రియతో గ్రామస్తుల ఆందోళన
- దుందిభీలో హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టండి
- కలెక్టర్ బదావత్ సంతోష్‌కు గ్రామస్తుల వినతి పత్రం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:** మండలంలోని సిర్సవాడ గ్రామంలో గత మూడు నెలలుగా దుందిభి నది ప్రవాహం నిరంతరాయంగా కొనసాగుతుండడంతో గ్రామంలోని రైతులకు, గీతకార్మికులకు, గ్రామస్తులకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం నది ప్రవాహం కొంత శాంతించిన నేపథ్యంలో నదిలో ఉన్నటువంటి లోలెవెల్ కాజ్వే వరద ప్రవాహానికి పూర్తిస్థాయిలో దెబ్బతిని రాకపోకలకు తీవ్ర అంతరాయంగా మారింది. దీంతో గ్రామస్తులు అందరూ మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బధావత్ సంతోష్ గారికి దెబ్బతిన్నటువంటి కాజ్వేను తాత్కాలికంగా పునరుద్ధరించి రాకపోకలను కొనసాగించడంతోపాటు హైలెవెల్ బ్రిడ్జికి –మిగతా4లో..

# యుద్ధప్రాతిపదికన ధాన్యాన్ని అప్పగించాలి

**సివిల్ సప్లై అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్**



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**వనపర్తి, అక్టోబరు 14 ప్రభాతవార్త:** గత ఖరీఫ్, రబీ సీజన్ కు సంబంధించి ఎఫ్‌సిఐ అప్పగించాల్సిన ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన అప్పగించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ఖీమ్యా నాయక్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో సివిల్ సప్లై అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశాన్ని నిర్వహించారు. గత ఖరీఫ్ సీజన్లో రైతుల నుండి ధాన్యం సేకరించి రైస్ మిల్లర్లకు అప్పగించిన వడ్లు ఎన్ని, ఇప్పటి వరకు ఎంత బియ్యం అప్పగించారు అనే వివరాలను సమీక్షించారు. 202425 ఖరీఫ్ సీజన్లో జిల్లాలోని మిల్లర్ల నుండి రావాల్సిన సియంఆర్ ధాన్యం 95,909 మెట్రిక్ టన్నులు కాగా ఇప్పటి వరకు 80,815 మెట్రిక్ టన్నుల ధాన్యం అప్పగించడం జరిగింది. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఇంకా 15,094 మెట్రిక్ టన్నుల ధాన్యం అప్పగించాల్సి ఉంది. రబీ సీజన్ కు సంబంధించి 1,57,796 మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉండగా ఇప్పటి వరకు 61,710 మెట్రిక్ టన్నుల బియ్యం అప్పగించడం జరిగింది. ఇంకా 96,697 మెట్రిక్ టన్నుల బియ్యం మిల్లర్ల నుండి రావాల్సి ఉంది. గత ఖరీఫ్ సీజన్ కు సంబందించి ఎఫ్.సి.ఐ కి అప్పగించాల్సిన ధాన్యం గడువును నవంబర్ 12 వరకు పొడిగించిన నేపథ్యంలో పెండింగ్ ఉన్న సియంఆర్ ధాన్యం ఎఫ్‌సిఐకు , సివిల్ సప్లై కు అప్పగించాల్సిన ధాన్యం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. సమీక్ష సందర్భంగా ఒక్కో మిల్లు వారిగా పెండింగ్ వివరాలు వెల్లడించిన అదనపు కలెక్టర్ ఇప్పటి నుండి ప్రతి రోజు రాత్రింబవళ్ళు మిల్లింగ్ చేసి గడువు లోపు ధాన్యం అప్పగించాలని లేని పక్షంలో బ్లాక్ లిస్టులో ఉంచడం జరుగుతుందని హెచ్చరించారు. పెండింగ్ ఎక్కువ ఉన్న మిల్లులను తనిఖీ చేసి వడ్లు ఉన్నాయా లేవా ఎబిసి తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎఫ్‌సిఐ., సివిల్ సప్లైకు అప్పగించాల్సిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని లేని పక్షంలో ధాన్యం రిజెక్ట్ చేయడం జరుగుతుందన్నారు. ఖరీఫ్‌తో పాటు రబీ సీజన్ కు సంబందించిన బియ్యాన్ని సైతం యుద్ధ ప్రాతిపదికన మిల్లింగ్ ఆడించి ధాన్యం అప్పగించాలని ఆదేశించారు. మిల్లింగ్ ఆశించకుండా, బియ్యం అప్పగించకుండా ఏం చేస్తున్నారని మిల్లర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి అప్పగించాల్సిన ధాన్యం అప్పగించకుంటే బ్లాక్ లిస్టులో పెట్టడమే కాకుండా రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం సివిల్ సప్లై అధికారి జగన్మోహన్, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న సివిల్ సప్లై అధికారులు రైస్ మిల్లర్లు

## ఆపన్న హస్తంలో అగ్రస్థానం

### ఉన్నత చదువులకు ఆర్థిక సాయం

### రూ.25 వేల చెక్కు అందజేసిన పాలమూరు రెడ్డి సేవా సమితి సభ్యులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 14 ప్రభాతవార్త:** సంక్షేమ, సామాజిక సేవలో నిమగ్నమైన పాలమూరు రెడ్డి సేవ సమితి విద్య వైద్య రంగంలో పేద రెడ్లకు అండగా నిలిచి వారికి ఆపన్న హస్తాన్ని అందిస్తూ అగ్రస్థానంలో నిలిచింది. ఇందులో భాగంగా మంగళవారం రాజా బహదూర్ రెడ్డి కన్వెన్షన్ సెంటర్లో విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న ఉజ్జెల్లి గ్రామం, మాగనూరు మండలం, నారాయణపేట జిల్లాకు చెందిన జి. రామక్రిష్టారెడ్డి కుమార్తె కుమారి జి. విశాల పాలమూరు విశ్వవిద్యాలయం నుండి యం.కాం. నందు 20202022 విద్యా సంవత్సరంలో ప్రథమ స్థానంలో నిలిచి యూనివర్సిటీ గోల్డ్ మెడల్ సాధించి, 2025 సంవత్సరానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన పీహెచ్‌డి ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంక్ సాధించిన సందర్భంగా జి. విశాలకు రూ. 25,000/ లు ఆర్థిక సహాయంగా అందజేశారు. 2025 సంవత్సరంలో ఎన్‌టిఏ నిర్వహించిన యుజిసి నెట్ నందు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా అర్హత సాధించడం జరిగింది. ఈ సందర్భంగా కుమారి విశాలను సేవ సమితి అభినందించింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తూము ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, ప్రచార కార్యదర్శి సురేందర్ రెడ్డి, కార్యదర్శి కోటేశ్వర్ రెడ్డి, సభ్యులు పరమేశ్వర రెడ్డి పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న రెడ్డి సేవాసమితి సభ్యులు

## పోషకాహార లోపం అడ్డంకిగా మారకూడదు

### పోషణ మాసం కార్యక్రమంలో సిడిపిఓ దమయంతి

**ఉప్పునుంతల,అక్టోబరు 14 ప్రభాతవార్త :** పోషకాహార లోపం సమాజాభివృద్ధికి అడ్డంకిగా మారకూడదని ఐసిడిఎస్ బల్మూరు ప్రాజెక్ట్ సీడీపీఓ దమయంతి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల లో పోషణ మాసం మండల స్థాయిలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్ వాడి టీచర్ తన పరిధిలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్య కరమైన ఆహారం ప్రాముఖ్యతను వివరించాలన్నారు. ఆకుకూరలు, పప్పులు, గుడ్లు, పాలు వంటి ఆహార పదార్థాల ద్వారా వచ్చే ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు శరీర రక్షణకు అవసరమని అన్నారు. వీటి గురించి ప్రతి వారికి అవగాహన కల్పించి పోషణ లోపం లేని సమాజం నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ బల్మూర్ ప్రాజెక్ట్ సిడిపిఓ దమయంతి, సూపర్‌వైజర్లు బిపాషా, పోషణ మాసం కో ఆర్డినేటర్ పార్వతి, మండలంలోని అన్ని గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.


అంగన్ వాడీ కార్యకర్తలచే ప్రతిజ్ఞ చేస్తున్న సిడిపిఓ

## విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలి

### మండల విద్యాధికారి బషీర్ అహ్మద్

**లింగాల, అక్టోబరు 14, ప్రభాతవార్త:** రానున్న ఎస్ఎ1 పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని దత్తారం, జీల్గుపల్లి గ్రామాల పాఠశాలలను సందర్శించారు. తరగతి గదిలోని విద్యార్థుల సామార్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ మాట్లాడుతూ పరీక్షలు రాసిన విద్యార్థుల ఎఫ్ఎ2 మార్కులను ఆన్లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని,100 శాతం ఎఫ్ ఆర్ఎస్ నమోదు చేయాలని సూచించారు.

## తహసీల్దార్‌కు రైతుల వినతిపత్రం అందజేత

**ఊట్కూర్, అక్టోబరు 14 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు విస్తీర్ణం పెంచే చర్యలపై స్థానిక రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చెరువు వెడల్పు పెంచే ప్రయత్నం చేస్తే చెరువు పరిసర ప్రాంతాల్లో ఉన్న తమ వ్యవసాయ భూములకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.రైతులు మాట్లాడుతూ చెరువు విస్తరణ అవసరమైతే ప్రస్తుత చెరువు అంతర్భాగంలోనే చేపట్టాలని, బయట ప్రాంతాలపై విస్తరించకూడదని అభిప్రాయపడ్డారు. లేకపోతే చిన్నా,పెద్దా రైతులు తమ భూములు, పంటలు కోల్పోయే పరిస్థితి నెలకొంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో కోరం శివరాజ్ రెడ్డి, శంకర్ తదితరులు కలిసి మండల తహసీల్దార్ చింత రవికి వినతిపత్రం అందజేశారు. అధికారులు రైతుల అభ్యంతరాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఆర్టీసీ బస్సును యధావిధిగా కొనసాగించాలి

### అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఆర్టీసీ అధికారికి వినతి పత్రం

**నారాయణపేట టౌన్, అక్టోబరు 14 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం మొగుల్ మడ్క గ్రామానికి వెళ్ళవలసిన ఆర్టీసీ బస్సు ను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నారాయణపేట డిపో సిఐ అలివేలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మొగల్ మడ్క గ్రామానికి వెళుతున్న బస్సు ను నిలిపివేయడం పై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం కేటాయించిన బస్సు ను సమయానుకూలంగా నడిపించాలన్నారు. బస్సులు సమయానికి రాకపోవడంతో పాఠశాల, కళాశాల విద్యార్థులు సమయానికి చేరుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యధావిధిగా పాఠశాలల, కళాశాలల విద్యార్థుల సౌకర్యార్థం సమయపాలనకు బస్సులను నడిపించాలని డిమాండ్ చేస్తున్నారు. వినతి పత్రం అందించిన వారిలో జిల్లా కన్వీనర్ నరేష్,సతీష్, చరణ్, భరత్, క్రాంతి, కార్యకర్తలు ఉన్నారు.

## గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

**బిజినేపల్లి, అక్టోబరు 14 ప్రభాతవార్త :** గర్భిణీలు బాలింతలు పోషక విలువలు కలిగిన ఆకుకూరలనే ఎక్కువగా భుజించాలని తద్వారా పుట్టబోయే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని మహిళ శిశు సంక్షేమ జిల్లా అధికారి రాజేశ్వరి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా పోషక మాస వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పోషక విలువలు కలిగిన ఆకుకూరలతో వివిధ వంటకాలను తయారుచేసి ప్రదర్శించారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు కిశోర బాలికలకు పోషక విలువల పైన అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు గల పోషకాహారం గురించి వివరించారు. గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు, అన్నప్రసాన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సంగీత, ఎంపీడీవో కథలప్ప, ఎంఈఓ రఘునందన్ శర్మ, వివిధ సెక్టార్ల సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నివారణ పై అవగాహన సదస్సు

**మద్దూరు, అక్టోబరు 14 ప్రభాతవార్త :** మద్దూరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్య సిబ్బందికి కుష్టు వ్యాధి నివారణ పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని వైద్య అధికారి డా. శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర వైద్యాధికారి జేఎన్‌ఓ డా. సంపత్ మాట్లాడుతూ ఈ కుష్టి వ్యాధిని ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించి మాత్రల ద్వారా పూర్తిగా అంగవైకల్యం కాకుండా నిర్మూలించవచ్చని తెలిపారు. ఈ సదస్సులో ఏఎన్ఎంలకు ఆశా వర్కర్లకు కుష్టు వ్యాధి గ్రస్తులకు వైద్య సిబ్బందికి వ్యాధి లక్షణాలను కలిగి ఉన్న వ్యాధిగ్రస్తులను గుర్తించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జిల్లా అధికారులు వెంకటేశ్వర చారి, డా. శ్రీనివాస్, ప్రేమ్ రాజ్, హెచ్ డబ్ల్యు హనుమంతు గౌడ్ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

**మహబూబ్‌నగర్ (చిన్నచింతకుంట) అక్టోబరు 14 ప్రభాతవార్త :** మండలంలోని దమగ్నాపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమి కొన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మండల విద్యాధికారి మురళీకృష్ణ టై, బెల్టు తో పాటు ఐడెంటి కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఈ టై, బెల్టు, ఐడెంటి కార్డుల పంపిణీ వల్ల పాఠశాలకు వెళ్లాలన్న బాధ్యత పెరుగుతుందని ఆయన తెలిపారు. నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే దొరుకుతుందని, గ్రామాల్లోని ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జయలక్ష్మి, ఉపాధ్యాయులు యాదమ్మ, కృష్ణవేణి, కళ్యాణి, ఈశ్వరయ్యతో పాటు సీఆర్పి విజయ్ సింహా పాల్గొన్నారు.



# నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలి

**వార్షిక తనిఖీలలో భాగంగా వనపర్తి పట్టణ పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**ఫిర్యాదుదారులకు, బాధితులకు పోలీసులు న్యాయం చేస్తారనే నమ్మకం, భరోసా కల్పించాలి**

**బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి**

**రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలి**



పట్టణ పోలీస్ స్టేషన్లో రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ


పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న జిల్లా ఎస్పీ

**వనపర్తి, అక్టోబరు 14 ప్రభాతవార్త:** పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల బాధితులకు పోలీసు అండగా ఉన్నారనే నమ్మకం, భరోసా కల్పిపిస్తూ వారి పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం రోజు వనపర్తి జిల్లా పరిధిలోని వనపర్తి పట్టణ పోలీస్‌స్టేషన్ " వార్షిక తనిఖీలలో " భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీస్‌స్టేషన్ చేరుకున్న ఎస్పీకి పోలీసు అధికారులు పూల మొక్కలందజేసి స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పోలీస్‌స్టేషన్లో రికార్డ్‌ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్‌స్టేషన్ రిసెప్షన్, లాకప్ , మెన్ బ్యారెక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వార్డుకు పోలీసు అధికారిని కేటాయించి విపిఓ విధానాన్ని పక్కాగా అమలు చేస్తూ గ్రామాలకు సంబంధించిన విపిఓలు రోజు గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని గ్రామాలలో ప్రజలతో స్నేహపూర్వకమైన సంబంధాలు కొనసాగించాలి. ముఖ్యంగా ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా గస్తీ నిర్వహించాలన్నారు. పోలీస్‌స్టేషన్లో ఉన్న బ్లూ కోర్ట్, స్టేషన్ రైటర్స్, సెక్షన్ ఇంచార్జ్, పెట్రో కార్, రిసెప్షన్ లాంటి వర్టికల్స్ కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. వనపర్తి పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి, మట్కా, పేకాట లాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి అన్నారు. రాత్రి సమయాలలో మరింత పటిష్టంగా గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరాల అదుపునకు కృషి చేయాలన్నారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలన్నారు. ముఖ్యంగా కేసుల దర్యాప్తునందు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సరైన సమయంలో దర్యాప్తు చేసి కోర్టుల నందు చార్జిషీటు దాఖలు చేసినప్పుడు బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి, వనపర్తి పట్టణ 2వ ఎస్సై, శశిధర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతే మోదీ ప్రభుత్వ లక్ష్యం

### బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి


రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న బిజెపి నాయకులు

**అయిజ అక్టోబర్ 14, ప్రభాతవార్త:** దేశంలో రైతుల అభ్యున్నతయే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యమని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో ఉన్న ఎఫ్ పి ఓ సెంటర్లో కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందించే వేరుశనగ విత్తనాల ను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ కలిసి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లో రైతులు సభ్యత్వం పొంది సంఘాలుగా లుగా ఏర్పడి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనిపిలుపునిచ్చారు. కేంద్ర ప్రభు త్వం ఎన్ఎంఈఓ పథకం ద్వారా రైతులకు ఉచితంగా వేరుశనగ విత్తనాలు ట్యాగ్ 24, కె61 వెరైటీ అందజేస్తోందని తెలిపారు. ఈ వెరైటీ విత్తనాల్లో దాదాపు 60 అధికంగా ఉంటుంది ని రైతులకు తెలిపారు అయిజ మండల పరిధిలో ఈ పథకం కింద 1250 మంది రైతులకు, ప్రతి రైతుకి 60కేజీల చొప్పున విత్తనాలు పంపిణీ చేయబడుతున్నాయని వివరించారు అలాగే కేంద్ర ప్రభుత్వం రైతుల ఆదాయం పెంపుదలకై ఎల్లప్పుడూ కృషి చేస్తోంది. రైతులు కలిసి ఎఫ్‌పిఓ లుగా ఏర్పడితే కేద్రం ప్రభుత్వ పథకాలప్రయోజనాలను మరింతగా పొందవచ్చుని రైతులు కేవలం రూ.1100 చెల్లించి ఉత్పత్తిదారుల సంఘంగా నమోదు చేసుకుంటే, మార్కెటింగ్, విత్తన సరఫరా, డ్రిప్, స్ప్రింక్లర్స్, గోడౌన్స్, కోల్డ్‌స్టోరేజీలు తదితర ఎన్నో కేద్రం ప్రభుత్వంపథకాలు భవిష్యత్తులో వస్తాయిఅని మరియు ధర స్థిరీకరణ వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయి అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రైతుల సంక్షేమం కోసం తీసుకొస్తున్న పథకాలు దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నాయి. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని అన్నారు కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సెన్ రావు, చిన్న శంకరయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు బెల్లంకొండ నాగరాజు, ఖుషి, భీముడు, జి.రాజు, మల్లిఖార్జున్ రెడ్డి, వెంకటేష్, రైతులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు ఆర్ ఎన్ రమేష్

**ఆత్మకూర్ అక్టోబర్ 14,ప్రభాతవార్త :** దేశంలో కార్మికుల సమ్మె చేయకుండా కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని సిఐటి యు వనపర్తి జిల్లా అధ్యక్షులు ఆర్యన్ రమేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో జరిగిన సిఐటియు ఆత్మకూరు మండల జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని సమ్మె ద్వారా సాధించుకోవడంతో కార్మికులు జీవన ప్రయాణం కొనసాగిస్తున్నారని ప్రస్తుతం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోట్లను తీసుకువచ్చి కార్మిక హక్కులను కాల రాయడమే కాకుండా కార్మికుల సమ్మె చేసేందుకు కూడా వీలు లేకుండా చేస్తుందని ఆయన ఆరోపించారు. దేశంలోని అసంఘటిత రంగ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించే విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని కార్మికులు ఐక్యంగా ఉండి కార్మిక హక్కుల సాధన కోసం ఉద్యమాలను తీవ్రతరం చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు అంతే కాకుండా అంగన్వాడీ వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశ వర్కర్లు మరియు అంగన్వాడీ ఆయాలకు ప్రావిడెంట్ ఫండ్లముల చేసే విషయంలో ప్రభుత్వం కృత నిశ్చయంతో చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మండల సిఐటియు నాయకులు ఎస్ రాజు అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా నాయకులు మహమూద్ బీడీ కార్మిక సంఘం జిల్లా నాయకులు బుచ్చన్న తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.... ఆత్మకూరు మండల సిఐటియు కన్వీనర్‌గా.. ఎస్ రాజు..... ఆత్మకూరు మండలం సిఐటియు కన్వీనర్ గా ఎస్ రాజును ఏకగ్రీవంగా నియమించినట్లుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్యన్ రమేష్ వెల్లడించారు ఈ మేరకు మంగళవారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో మండల కన్వీనర్ నియామకంతో పాటుగా 13 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా నియమించి కార్మికుల హక్కుల సాధన కోసం ఉద్యమాలను తీవ్రతరం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## నేటి నుంచి పశువైద్య శిబిరాలు

**- భూత్పూర్ మండలంలో**

**నెల రోజుల పాటు 25శిబిరాల నిర్వహణ**

**- మండల పశువైద్యాధికారి డాక్టర్ మధుసూధన్**

**భూత్పూర్,అక్టోబర్ 14,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలంలో ఈ నెల 15నుంచి వచ్చే నెల 14వరకు 25శిబిరాలేర్పాటు చేసినట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ మధుసూధన్ తెలిపారు. పశువులలో సోకే గాలికుంటు వ్యాధి నివారణ కోసం ఈ ప్రత్యేక వైద్యశిబిరాలు నిర్వహిస్తు న్నట్లు డాక్టర్ మధుసూధన్ తెలిపారు. ఇందుకోసం తమ వైద్య బృందం మూడు టీంలుగా ఏర్పడి భూత్పూర్ మండలంలో విస్తృతస్థాయి పశువైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.టీం1లో వీఎల్ఓ షేకుజాన్,వీఏ శోభారాణి, ఓఎస్ వెంకటేష్‌లు,టీం2లో జేవీఓ శ్రీనివాసులు, జీఎం చెన్నయ్యలు,టీం3లో ఎల్ఎస్ఎ టి రాజశేఖర్,ఓఎస్ మల్లయ్యలున్నారని తెలిపారు.ఈనెల 15,16తేదీలలో భూత్పూర్, అన్నాసాగర్, కొత్తమొల్గరలలో,ఈ నెల17న భూత్పూర్,తాటికొండ,పాతమొల్గరలలో,ఈ నెల 18,21వ తేదీలలో వసురాంతండా, తాటికొండ,పాతమొల్గర లలో,ఈ నెల 22,23,24తేదీలలో నక్కలబండతండా,హస్నాపూర్,కప్పెటలలో,ఈ నెల 25,27,28తేదీలలో అమిస్తాపూర్,శేర్పల్లి,వెల్కిచర్ల లలో,ఈ నెల 29,30లలో పోతులమడుగు,రావులపల్లి,మద్దిగట్లలలో,ఈనెల 31,నవంబర్ 1వ తేదీలలో పోతులమడుగు,కొత్తూర్,మద్దిగట్ల, కరివెనలలో,ఈ నెల 3,4తేదీలలో గోప్లాపూర్,పెద్దతండా,కరివెనలలో,ఈ నెల 5,6తేదీలలో శేర్పలి,తాటిపర్తి,భట్టుపల్లిలలో,ఈనెల 7,8 తేదీ లలో నర్సింగాపూర్,తాడిపర్తి,భట్టుపల్లిలలో,ఈ నెల 10వ తేదీన నర్సింగాపూర్ తండా,కొత్తూర్ తండా, భట్టుపల్లిలలో,ఈ నెల 11,12,13 తేదీలలో గోపన్నపల్లితో పాటు మిగిలిన గ్రామాలలో పశువైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ మధుసూధన్ తెలిపారు.పశువులలో గాలికుంటు వ్యాధి సోకకుండా కాళ్లు,నోరు అవయవాలకు సూదిమందు ఇస్తున్నట్లు తెలిపారు.మండలంలోని రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మధుసూధన్ తెలిపారు.

## అయిజలో బాలికల వసతి గృహాన్ని, కళాశాలను ఏర్పాటు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

**అయిజ అక్టోబర్ 14, ప్రభాతవార్త:** పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు సంబంధిం చి బాలికల వసతి గృహం మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఏబీవీపీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఐజ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు వెంకటేష్ మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్నటువంటి 32 గ్రామాల నుంచి మరియు వడ్డేపల్లి మండల పరిధిలో ఉన్న పలు గ్రామాల నుండి విద్యార్థులు చదువుకోవడానికి పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మరియు వివిధ కళాశాలలకు రావడం జరుగుతుందని అయితే విద్యార్థినిలకు సరైన సమయానికి బస్సు సౌకర్యాలు లేక కళాశాల సమయానికి చేరుకోలేకపోతున్నారని అన్నారు. అదేవిధంగా సాయంత్రం వేళలో కళాశాలను వదిలిన తర్వాత రాత్రి 7 గంటల సమయంలో కూడా వారి యొక్క గ్రామాలకు చేరుకోలేక తీవ్ర ఇబ్బందులకి గురవుతున్నారని మరియు కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు కాబట్టి విద్యార్థుల యొక్క భవిష్యత్తును వారి యొక్క చదువులను దృష్టిలో పెట్టుకొని కళాశాలకు సంబంధించినటువంటి బాలికల వసతి గృహాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఏదైతే ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ చదువుకోవడానికి ఇక్కడి నుండి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డిగ్రీ కళాశాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నగర సంయుక్త కార్యదర్శి నరేష్, మధు పాల్గొన్నారు.


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ జరీనా బేగం

## భూత్పూర్‌లో సీపీఆర్ అవగాహన

**భూత్పూర్,అక్టోబర్ 14,ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ)లో మంగళవారం అత్యవసర చికిత్సకు ప్రాథమిక చికిత్స ఎలా చేయాలి,రోగిని ఎలా కాపాడాలి అన్న విషయాలపై సీపీఆర్ అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఆర్‌లో శిక్షణ పొందిన అన్నాసాగర్ సబ్‌సెంటర్ వైద్యురాలు డాక్టర్ జరీనా బేగం సదస్సుకు హాజరైన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు,మండల ప్రాథమిక ఆరోగ్యశాఖ ఎఎన్ఎంలు,స్టాఫ్ నర్సులు, ఆశవర్కర్లు,హెల్త్ అసిస్టెంట్లు,హెల్త్ సూపర్‌వైజర్లకు వివరించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్,డాక్టర్ రాధిక,యునాని వైద్యుడు డాక్టర్ జహీరొద్దీన్, సూపర్‌వైజర్స్ సుధాకర్,లలిత,స్టాఫ్ నర్సు ఇతర ఆరోగ్య సిబ్బంధి,ఉద్యోగులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని శవం లభ్యం

**ఆత్మకూర్ అక్టోబర్ 14, ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని దేవరపల్లి గ్రామ సమీపంలో గల జమ్మన్న కుంట చెరువులో మంగళవారం రోజు గుర్తు తెలియని శవం లభ్యమైనట్లుగా ఆత్మకూర్ ఎస్సై నరేందర్ విలేకరులకు తెలిపారు. మృతి వయసు 45 సంవత్సరాలుగా ఉంటుందని ఆచూకీ తెలిసినవారు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లుగా ఎస్సై విలేకరులకు తెలిపారు.

### ఉచిత గాలికుంటు

## వ్యాధి నిరోధక టీకాల క్యాంపు

**శ్రీరంగాపూర్, అక్టోబరు 14 ప్రభాతవార్త :** శ్రీరంగాపురం మండల కేంద్రంలో 15.10.2025 బుధవారం నుండి14.11.2025 వరకు శ్రీరంగాపురం మండలంలోని అన్ని గ్రామాల్లో ఎద్దులు, ఆవులు, గేదెలు, మూడు నెలలు దాటిన దూడలకు ఉచిత గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల క్యాంపులు నిర్వహించడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పాడి రైతులు మీ యొక్క పాడి పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి టీకాలు వేయించుకోగలరని పశువైద్య, పశుసంవర్ధక శాఖ తెలియజేయడం జరిగింది.

## నేడు మామిళ్ల పల్లి

## గ్రామానికి ఎమ్మెల్యే, కలెక్టర్ రాక

**ఉప్పునుంతల, అక్టోబరు 14 ప్రభాతవార్త :** నేటి నుంచి మండలంలో ప్రారంభం కానున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రారంభించేందుకు టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు పశుసంవర్ధక శాఖ వైద్య అధికారి డా. జి. ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ శిబిరానికి గ్రామంలోని పాడి రైతులు తప్పకుండా మూడు నెలలు పై బడిన అన్ని పశువులు, గేదెలను తీసుకొచ్చి వ్యాధి నివారణ టీకాలు వేయించు కోవాల్సిందిగా ఆయన కోరారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య అధికారిణి డా. స్వప్న

**ఉప్పునుంతల, అక్టోబరు 14 ప్రభాతవార్త :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పునుంతల వారి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని వెల్టూరు మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ విద్యార్థులకు డా. స్వప్న ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సంవత్సరం అధిక వర్షాలు రావడంతో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థిని గోరువెచ్చని మీరు తాగాలని, దోమల కుట్టకుండా జాగ్రత్త తీసుకోవాలని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈశిబిరంలో వైద్య ధికారిణి డా. స్వప్న, ఏఎన్ఎం జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ జగదీష్, వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కపాస్ కిసాన్ మొబైల్ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించాలి

## నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



గోడప్రతులను విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్

**నారాయణ పేట, అక్టోబరు 14 ప్రభాతవార్త :** నారాయణపేట పత్తి కొనుగోళ్లలో సీసీఐ ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ మొబైల్ యాప్ గురించి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. కలెక్టరేట్‌లో తన ఛాంబర్‌లో వరి పత్తి మద్దతు ధరల గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్తి కొనుగోళ్లలో కొత్త యాప్ ద్వారా రైతులు మిల్లుల వద్ద నిరీక్షి ంచే పరిస్థితి తగ్గుతుందని తెలిపారు. రైతులు యాప్‌లో స్లాట్ బుకింగ్ చేసుకొని వారం రోజులలోపు పత్తిని విక్రయించుకోవచ్చని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి పత్తి కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీను, మార్కెట్ చైర్మన్‌శివారెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి బాలామణి, సివిల్ సప్లై డీఎం సైదులు, డీఎస్ఓ బాల్ రాజ్, మార్కెట్ కార్యదర్శి భారతి, సూపర్‌వైజర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలకు ఆహ్వానం

**నారాయణ పేట, అక్టోబరు14 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా కేంద్రంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఫోటోగ్రఫీ షార్ట్‌ఫిల్మ్ మరియు వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డా. వినీత్ తెలిపారు. పోలీస్‌ల త్యాగాలు విధుల్లో ప్రతిభను ప్రతిబింబించే మూడు ఫోటోలు లేదామూడు నిమిషాల షార్ట్ ఫిల్మలను అక్టోబర్ 25లోపు జిల్లా పోలీస్ కార్యాలయంలోని పిఆర్‌ఓ సెక్షన్‌కు సమర్పించాలి. పోటీ అంశాలు పోలీసుల సేవలు సైబర్ నేరాలు డ్రగ్స్ మూఢ నమ్మకాలు వంటి సామాజిక అంశాలపై ఉండాలి. విద్యార్థుల కోసం తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ భాషల్లో వ్యాసరచన పోటీలు కూడా నిర్వహించబడుతున్నాయి. డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు అనే అంశంపై 6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చు. అక్టోబర్ 28లోపు తమ వ్యాసాలను ఆన్‌లైన్‌లో సమర్పించాలని సూచించారు. విజేతలకు జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో బహుమతులు ప్రధానం చేయబడతాయి .మరిన్ని వివరాలకోసం 8712670380 నంబర్‌లో పోలీస్ పిఆర్‌ఓను సంప్రదించవచ్చని ఎస్పీ తెలిపారు. పోలీస్‌అమరవీరుల త్యాగాలనుస్మరిస్తూ పోటీల్లో పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# 126 ఫోన్లను రికవరీ చేసిన పోలీసులు

## - అభినందించిన జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్



బాధితులకు ఫోన్లు అందజేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో వివిధ పోలీస్‌స్టేషన్లలో ఫోన్లు పోగొట్టుకున్న 126 మంది యొక్క ఫోన్లను రికవరీ చేసి సంబంధిత బాధితులకు జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ అందజేశారు. వీటి యొక్క ధర దాదాపు రూ.20 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మీ యొక్క ఫోన్లు ఎక్కడైనా పడిపోతే మీకు సంబంధించిన పోలీస్‌స్టేషన్లో లేదాసిఈఐఆర్ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ ఆన్‌లైన్ పోర్టల్‌లో అందుబాటులో వచ్చినప్పటి నుంచి 4487 ఫిర్యాదులు వచ్చాయని ఇందులో 1631 మందికి ఫోన్లు రికవరీ చేసి అందజేసినట్లు దీని ఖరీదు దాదాపుగా 2.5 కోట్లు ఉంటుందని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు, ఎస్బిఎస్‌ఐ పర్వతాలు, ఐటీ కోర్ సిబ్బంది విక్రంతో పాటు వివిధ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన కానిస్టేబుల్‌లు మరియు ఫోన్ పోగొట్టుకున్న బాధితులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీసులు

**దామరగిద్ద అక్టోబరు14 ప్రభాతవార్త :** ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకనుతరలిస్తున్నటువంటి శంకర్ నాయక్ తండ్రి రామునాయక్, సుల్తాన్పూర్ తాండ దౌల్తాబాద్ మండలానికి చెందినటువంటి వ్యక్తిని అతనికి చెందినటువంటి ట్రాక్టర్ నంబర్ టిజి 34 టి 1284 ను విఠలాపూర్ గ్రామ శివారులో దామరగిద్ద పోలీసు వారు పట్టుకొని కేసు నమోదు చేశారు.

# నేటి నుంచి పశువైద్య శిబిరాలు

**ఉప్పునుంతల, అక్టోబరు14 ప్రభాతవార్త :** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నేటి నుంచి గ్రామాలలో పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి డా. ప్రవీణ్ కుమార్ వివరించారు. మండలంలో పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించడానికి పాడి రైతులు సకాలంలో వచ్చి టీకాలు వేయించుకోవాలని ఆయన సూచించారు. రెండు టీంలుగా ఏర్పాటు చేయడం జరిగిందని టీం 1లో ఈ నెల 15,16న మామిళ్ళపల్లి, 17,18న లక్ష్మాపూర్, 20,21 న మర్రిపల్లి, 22 న మొల్గర, 23,24,25 న కంసానిపల్లి, 27,28 తిర్మాలపూర్, 29,30న ఉప్పరి పల్లి,31 వచ్చే నెల నవంబర్ 1 న జప్తి సదగోడు, 03,04న పెద్దాపూర్, 05 న దాసర్ల పల్లి, 6,7 న తాడురు, 8,10 న తిప్పాపూర్, 11,12,13 న ఉప్పునుంతల, 14న టీకాలు వేయించుకోని వారికి అవకాశం కల్పించడం జరుగుతుందని పశు వైద్య అధికారి వివరించారు. టీం నెంబర్ 2లో ఈ నెల 15, 16,17న అయ్యవారిపల్లి, 18,20,21న గువ్వలోనిపల్లి, 22,23న కొరటికల్, 24,25 లతీఫూర్, 27,28,29న పెనిమిళ్ళ, 30,31 న పిరట్వాన్ పల్లి, నవంబర్ 1,3 న రాయిచేడు, 4,5,6 న వెల్టూర్, నవంబర్ 7 నుంచి 14 వరకు శిబిరాలకు హాజరుకాని పాడి పశువులకు తిరిగి టీకాలు ఆయన వివరించారు.పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యాధినివారణ టీకాలను పశువులకు,గేదెలకుసకాలంలోపాడి రైతులుశిబిరాలకు తీసుకురావాలనిఆయన వారికిసూచించారు. నేడు మండలంలోని మామిళ్ళపల్లి, అయ్యవారిపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు పశువైద్య అధికారి వివరించారు.

# శిశువు పోషణకు బలమైన పునాది వేయాలి




పోషణ మాసం కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ పాండు నాయక్

**లింగాల, అక్టోబరు 14 ప్రభాతవార్త:** శిశువు పోషణకు బలమైన పునాది వేయాలని తహసీల్దార్ పాండునాయక్ అన్నారు. మంగళవారం లింగాల మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల్ లెవల్ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ పోషణ మాసం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై తహసీల్దార్ పాండు నాయక్ మాట్లాడారు. పోషకాహార భద్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను నేర్పాలని, బాల్యదశలో సంరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పెరుగుతున్న పిల్లలకు తగినంత పౌష్టికాహారం అందిస్తే ఎంతో మేలు జరుగుతుందని, ఆరోగ్య సమస్యలు తలెత్తవనితెలిపారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బషీర్ అహ్మద్, సిడిపిఓ దమయంతి, సూపర్ వైజర్ గిరిజ, సునీత, ఏపిఎమ్ హిమామ్‌అలీ, అంగన్వాడీకార్యకర్తలు, హెల్త్ సూపర్ వైజర్ లత, ఏఎన్‌ఎమ్ రాజీబాయి, యాదబాయి, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**వెల్దండ, అక్టోబర్14 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లబ్ధిదారులకు అందజేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో మొత్తం ఇందిరమ్మ ఇండ్లు 425 లబ్ధిదారులకు మంజూరయ్యాయని, ఇప్పటివరకు మార్కింగ్ 350 చేసినట్లు తెలిపారు. బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్నవి 270 ఇంకా పనులు మొదలుకానివి 75 ఉన్నాయని, సకాలంలో ఇందిరమ్మ ఇండ్ల పనులను పూర్తి చేసి బిల్లులు పొందాలని అన్నారు.

# 26న గోరటి వెంకన్నకు సన్మానం

## గోరటి వెంకన్నను సన్మానించుకోవడం సంతోషకరం
## సన్మాన సభను విజయవంతం చేయాలి : ఎంపీ మల్లురవి

**తెలకపల్లి, అక్టోబరు 14 ప్రభాతవార్త:** ఈ నెల 26న ప్రముఖ కవి వాగ్గేకారుడు డా. గోరటి వెంకన్నకు సన్మాన సభ ఏర్పాటు చేసినట్లు ఎంపీ మల్లురవి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని గౌరారం గ్రామంలోని గోరటి వెంకన్న ఇంటిని ఆయన సందర్శించారు. డా. గోరటి వెంకన్నకు ఇటీవల డా. బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డాక్టరేట్ ఇచ్చి సన్మానించింది. వెన్నెల సాహిత్య అకాడమీ నెలపొడుపు సాహిత్య సంస్కృతిక వేదిక తెలంగాణ సాహిత్య సమైక్య పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక అరసం జిల్లా నాటక సమాజాల సమైక్య ఆధ్వర్యంలో 26న గోరటి వెంకన్నకు సన్మాన సభను జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని కవులు కళాకారులు మేధావులు విద్యావంతులు డా. మల్లు రవి



ఇందిరమ్మ ఇంటిని పరిశీలిస్తున్న డా. మల్లు రవి



గ్రామస్తులతో చర్చిస్తున్న ఎంపీ డా. మల్లు రవి

సమక్షంలో సన్మాన సభను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాంత వాసి డా. గోరటి వెంకన్న సన్మానించుకోవడం సంతోషకరమని ఈ సభ గౌరారంలో భారీ ఎత్తున జరుగుతుందన్నారు. ఈ శనివారం సభ ఎలా నిర్వహించాలి అనే దానిపైన గ్రామస్తులతో చర్చించారు. ఈ సన్మాన సభకు జిల్లాలోని కవులు, కళాకారులు, మేధావులు విద్యావంతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు.అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి పరిశీలించారు. గ్రామంలో గౌరారం గూడ చెరువు కింద కాలువల మరమ్మతులు చేపిస్తానని రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లు గ్రామానికి వారిని ఎక్కువ మంజూరయ్యే విధంగా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య,మాధవులు, వల్లపరెడ్డి బండ పర్వతాలు, బోయ మల్లయ్య,కురుమూర్తి, సాంబశివుడు, వెంకటయ్య,రఘు కుమార్, కురుమూర్తి,శ్రీనివాసులు,నాగరాజుగ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

## ◆ అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. యాదగిరి

**నారాయణపేట టౌన్, అక్టోబరు14 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలో పత్తికొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం వారం జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఎస్.శ్రీనుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో అత్యధికంగా పత్తి సాగు చేయడం జరిగింది. వర్షాలు సరిగ్గా కురిసి పంట ఏపుగా పెరిగి పంట చేతికి వచ్చే సమయంలో అధిక వర్షాలకు పూత,పిందె రాలి పంట దిగుబడి సగానికి పడిపోయిందని అన్నారు. చేతికి వచ్చిన పంటను అమ్ముకుందామంటే మార్కెట్లో అత్యధికంగా 7500 నుండి అత్యల్పంగా 4,500 వరకు ధర చెబుతున్న రైతుకు సరాసరి 5500 నుండి 6000 వరకు మాత్రమే ధర వస్తుందన్నారు. దీనితో రైతులు పెట్టిన పెట్టుబడి చేతికి రాక అప్పుల ఊబిలో కూరుకపోయే పరిస్థితి ఉందన్నారు. రైతుకుకొంతమేర ఊరట ఇవ్వాలంటే ప్రభుత్వం తక్షణమే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి తేమశాతం 20 ఉన్న ప్రభుత్వం ప్రకటించిన ధరకు రూ.8110/లకు కొనుగోలు చేయాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ విధానాల వల్ల దేశ వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షోభానికి గురవుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా 60 లక్షల కుటుంబాలకు పైగా ప్రతి పంటను సాగు చేస్తున్న వారికి సరైన ప్రోత్సాహకాలు ఇచ్చి ఆదుకోవాలి కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దీనికి భిన్నంగా వ్యవహరిస్తూన్నది. భారత్ అమెరికా పరస్పర ఒప్పందంలో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా ఒత్తిడికి గురై పత్తిపై ఉన్న 11% సుంకాన్ని రద్దు చేయడం దేశ పత్తి రైతులకు గొడ్డలి పెట్టు లాంటిది అన్నారు. స్వామినాథన్ సిఫారసుల ప్రకారం రైతు పెట్టుబడి పై



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

50% సి2+ 50 కలిపి ధర నిర్ణయించాలి ఈ రకంగా కాకుండా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు పత్తికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొడవు పింజారాకానికి 8110/ రూలు, మధ్యస్థ రకానికి 7710/రూలుగా నిర్ణయించడం జరిగింది. స్వామినాథన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధర పత్తికి రూ.10075లు ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పై ధరలు కూడా ప్రస్తుతం దేశంలో అమలు కావడం లేదు ప్రస్తుత నారాయణపేట జిల్లాలో పత్తిమార్కెట్లో మెజారిటీగా యావరేజ్ రేటు రూ.6000 మాత్రమే ధర చెల్లిస్తున్నారన్నారు. అధిక వర్షాల కారణంగా పత్తి దిగుబడి 3,4 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వస్తుంది. అధిక పెట్టుబడులు పెట్టి అప్పుల పాలై రైతు తీవ్రమైన నష్టానికి గురవుతున్నారన్నారు. దీని కారణంగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ ప్రజలు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, కొండ నరసింహులు, సహాయ కార్యదర్శి బి.నారాయణ,ఉషప్ప,నర్సి రెడ్డి నర్సింహులు, చుక్కప్ప తదితరులు పాల్గొన్నారు.

# పత్తి చేనులకు పిల్లలను తీసుకువెళ్తే కేసులు నమోదు చేస్తాం

## బడిఈడు పిల్లలు పాఠశాలలో ఉండాలి : ఎస్సై బి.నరేష్

**తెలకపల్లి, అక్టోబరు 14 ప్రభాతవార్త:** బడి ఈడు కలిగిన పిల్లలు పాఠశాలలో ఉండాలే తప్ప పత్తి చేలలో ఉండరాదని స్థానిక ఎస్సై బి.నరేష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గౌరెడ్డి పల్లి గ్రామ సమీపంలో వాహనాలలో పిల్లలను తరలిస్తుండగా జిల్లా బాలల హక్కుల పరిరక్షణ కమిటీ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, చైల్డ్ హెల్ప్ లైన్, కోనేరు స్వచ్ఛంద సంస్థ, ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై నరేష్ మాట్లాడుతూ విద్యార్థులను పత్తి చేలకు తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు పాఠశాలలో ఉండాలి తప్ప పత్తి చేలలో ఉండరాదని వారి యొక్క బంగారు బాల్యం తుంచి వెయ్యరాదు,నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాల్సిన విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాదించాలని కోరారు. అనంతరం కొల్లాపూర్ మండలం మొల్ల చింతలపల్లి, నార్లాపూర్, ముక్కిడి గుండం, పెద్ద కొత్తపల్లి మండలం సాతాపూర్, లింగాల మండలం అంబటిపల్లి గ్రామాలలో బడి మధ్యలో మానివేసిన, స్థానిక జిల్లా ఉన్నత పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు ప్రైవేటు 8 బొలేరో



పత్తి చేన్లకు తరలిస్తున్న చిన్నారులకు విముక్తి కలిగించిన పోలీసులు

వాహనాలలో 22 మంది పిల్లలను పత్తి చేలకు తరలిస్తుండగా గౌరెడ్డిపల్లి గ్రామ సమీపంలో వాహనదారులకు విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించి వారివారి పాఠశాలలకు పంపించడం జరిగింది. అదేవిధంగా వాహనదారులు పిల్లలను అక్రమ రవాణా చేస్తేచట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మండల విద్యాధికారి శ్రీనివాసరెడ్డి. డిసిపియు, యూనిట్ డిసిపిఓ శ్రీశైలం,మధుబాబు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేస్ వర్కర్ ప్రమీల,కోనేరు ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు కోఆర్డి నేటర్ ఆంజనేయులు, ఏరియా కోఆర్డినేటర్లు శ్రీనివాస్ యాదవ్, జాకీర్ హుస్సేన్,కల్పన, పోలీస్ కానిస్టేబుల్ వెంకటేష్, శ్రీను ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

## ప్రతి బాలిక కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉండాలి : సీనియర్ సివిల్ జడ్జ్ విద్య నాయక్

**నారాయణ పేట, అక్టోబరు14 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జ్ విద్య నాయక్ మాట్లాడుతూ ఆడపిల్లలు కుటుంబానికి వెలుగులు పంచే దీపమని ప్రతి బాలిక కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు. బాలికల హక్కులు భద్రత బాల్యవివాహాలు సైబర్ నేరాలు బాల కార్మిక సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలపై హింస జరిగితే వెంటనే టోల్‌ఫ్రీ 1098 నంబరుకు ఫోన్ చేయాలని పిలుపునిచ్చారు. చైల్డ్ లేబర్ ఆక్ట్ బాల్యవివాహాల నిరోధక చట్టం సర్వశిక్షా అభియాన్ బేటీ బచావో-బేటీ పఢావో సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్ సీనియర్ న్యాయవాది నందు నామాజీ, డీసీపీయో తిరుపత




మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జ్ విద్య నాయక్

య్య, ఉచిత న్యాయ సహాయం పొందే విధానాన్ని వివరించారు. తదుపరి విద్యనాయక్ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల వసతులు ఆహార మెనూ సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యామిని, పోలీసు అధికారి బాలస్వామి, పారాలీగల్ వాలంటీర్ రూపిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ-డీకే అరుణమ్మ చిత్రపటాలకు క్షీరాభిషేకం

**ఊట్కూర్, అక్టోబరు 14 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన పథకంలో తెలంగాణ రాష్ట్రం నుండి నాలుగు జిల్లాలు ఎంపిక కావడంతో బీజేపీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశాయి.ఈ సంతోషాన్ని సూచిస్తూ ఊట్కూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీజేపీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర నాయకురాలు డీకే అరుణమ్మ చిత్రపటాలకు ఘనంగా క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని, ధన ధాన్య కృషి యోజన పథకం ద్వారా రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతారని పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా వ్యవసాయ రంగంలో ఈ పథకం ద్వారా గణనీయమైన అభివృద్ధి చోటుచేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని వచ్చే ఆరు సంవత్సరాల పాటు కొనసాగిస్తూ, రైతుల ప్రయోజనాల కోసం భారీగా నిధులు కేటాయించనుందని తెలిపారు. నాయకులు మరింతగా మాట్లాడుతూ, రైతు



క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

ఆధారిత పథకాల అమలు ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది వేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని రైతు కుటుంబాలు ఈ పథకం ద్వారా ప్రోత్సాహం పొందుతాయని, రైతులఆదాయం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ కృష్ణయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు హనుమంతు, బీజేపీ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గోపాల్, మాజీ మండల అధ్యక్షులు రమేష్, సీనియర్ నాయకులు ఆశప్ప, లక్ష్మణ్, శంకర్ గౌడ్, రణవీర్, శాంతు గౌడ్, తారకృష్ణ, గోవర్ధన్ గౌడ్, అశోక్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగాల భర్తీకి ధరఖాస్తుల ఆహ్వానం

**వెల్దండ, అక్టోబర్ 14 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో నైట్ వాచ్‌మెన్, ఆదర్శ పాఠశాల వసతి గృహంలో హెడ్ కుక్, హెల్ప్ కుక్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎంఈఓ చంద్రుడు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైనా మహిళలు దరఖాస్తు చేసుకోవాలని నైట్ వాచ్‌మెన్, హెడ్ కుక్‌కి 10వ తరగతి, హెల్ప్ కుక్‌కి 7వ తరగతి, 18 సంవత్సరాలు పైబడి వయస్సు కలిగిన వారు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. కస్తూర్బా గాంధీ స్పెషల్ కార్యాలయంలో బుధ,గురువారాల్లో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు.

# నేటి నుండి పశువులకు గాలికుంటు టీకాలు

**వెల్దండ, అక్టోబర్ 14 ప్రభాతవార్త:** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలో నేటి నుండి పశువులకు గాలికొంటూ నివారణ టీకాలు అందజేస్తున్నట్లు పశువైద్యాధికారి శ్యాంసుందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఉదయం 8 గంటల నుండి అందజేస్తామని, పశు పోషకులు అందరూ కార్యక్రమంలో పాల్గొని తమ పశువులకు వ్యాధి నుండి కాపాడుకోవాలన్నారు. పశువులకు టీకాలు వేయడం వల్ల ఆర్థిక నష్టాన్ని నివారించుకోవచ్చునని,గాలికుంటు వ్యాధి సోకిన పశువులు పాలు తాగడం వల్ల జీర్ణకోశ సమస్యలు తలెత్తవచ్చునని, పశుపోషకుల ఆరోగ్యానికి హానికరం కాబట్టి టీకా వేయడం ద్వారా వ్యాధిని సమర్థంగా నివారించవచ్చని అన్నారు.

# 18న బీసీ సంఘాలు చేపట్టనున్న బందుకు బిఆర్ఎస్ మద్దతు



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

**వెల్దండ,అక్టోబర్ 14 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తూ బీసీలను నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికే ఈ నెల 18న బీసీ సంఘాలు చేపట్టనున్న బందుకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతిస్తుందని టిఆర్ఎస్ నాయకులు గండికోట రాజు, లింగ ముదిరాజ్‌లు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంగళవారం వారు మాట్లాడుతూ ప్రజలను మభ్య పెట్టేందుకే కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లు తెరపైకి తెచ్చి నాటకాలు ఆడుతున్నారని,18న నిర్వహించే బందులో బీసీ సంఘాల నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగులునాయక్, జ్యోతి నిరంజన్ రాజు శ్రీను నారాయణ లక్ష్మణ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# అమ్మాయి మిస్సింగ్ : కేసు నమోదు

**శ్రీరంగాపూర్, అక్టోబరు14 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన ఒక అమ్మాయి (మేజర్) మంగళవారం ఉదయం ఇంట్లో కనిపించక పోయేసరికి అమ్మాయితండ్రి శ్రీరంగాపూర్‌పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది తండ్రి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేస్ రిజిస్టర్ చేయడం జరిగిందని కేసుపై విచారణ జరుగుతున్నదని శ్రీరంగాపూర్ ఎస్సై హిమబిందు తెలియజేయడం జరిగింది.

# కార్మికులకు బట్టల పంపిణీ



కార్మికులకు బట్టలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**చిన్నంబావి, అక్టోబరు14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దదగడ, చిన్నంబావి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు మీ శ్రేయోభిలాషి ఫౌండేషన్ డైరెక్టర్ పెరుమాళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దీపావళి పండుగ సందర్భంగా బట్టల పంపిణీ కార్యక్రమం చేశారు. మంగళవారం పెద్దదగడ గ్రామంలో మానవ సేవయే! మాధవ సేవగా భావించి నిత్యం గ్రామ ప్రజల ఆరోగ్యమే పరమావధిగా ప్రజారోగ్యం కోసం పని చేస్తున్న కార్మికులకు ఉడత భక్తీ గా తన వంతుగా ప్రతి సంవత్సరం సహాయం చేస్తున్నానని శ్రీనివాస్ అన్నారు. గత ఆరేళ్లుగా మీ శ్రేయోభిలాషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నంబావి గ్రామపంచాయతీ కార్మికులకు బట్టల పంపిణీ చేయడం జరిగిందని, ఈ సంవత్సరం తన స్వగ్రామమైన పెద్ద దగడ గ్రామపంచాయతీలో కూడా పనిచేస్తున్న సిబ్బందికి దీపావళి పండుగ కానుకగా బట్టల పంపిణీ చేశామన్నారు.పై రెండు పంచాయతీలలో కార్మికులకు చేదోడుగా నిలుస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది గంగన్న, వెంకటస్వామి, బాలకృష్ణ, శ్రీనివాసులు, వెంకటలక్ష్మమ్మ, మంగమ్మ, కృష్ణయ్య, బాలస్వామి,నాయకులు పెరుమాళ్ళ తిరుపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్లాస్ మేట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ


**లింగాల, అక్టోబరు 14 ప్రభాతవార్త:** ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు వారి ఉన్నత విద్యను కొనసాగించడానికి కేంద్ర ప్రభుత్వం స్కాలర్ షిప్ పథకం చేయూత ఇస్తుందని మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ అన్నారు. మంగళవారం లింగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో క్లాస్ మేట్ క్లబ్ ఆధ్వర్యంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నేషనల్ మీన్స్ కమ్‌మెరిట్ స్కాలర్ షిప్ బుక్స్ ను విద్యార్థులకు మండల విద్యాధికారి బషీర్ అహ్మద్, ఇంచార్జీ హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు కలిసి అందజేశారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ మాట్లాడుతూ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ పథకంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్కాలర్ షిప్ ఇచ్చి, ఎంట్రెన్స్ లో పరీక్షలో క్వాలిపై అయిన విద్యార్థులకు 8 వతరగతిలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ప్రతిభ అన్వేషణపరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో 9 నుంచి 12 తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ పథకం కింద స్కాలర్ షిప్ రూ.60 వేలు వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర శర్మ, శంకరయ్య,పురుషోత్తం, శ్రీనివాస్ రెడ్డి, పిడి వసంత్ కుమార్ యాదవ్,రమేష్, శేఖర్,రామచంద్రయ్య, ధరమ్‌సింగ్, శివకుమార్, రాజు, సురేష్,శ్రావణ్ కుమార్, చిన్నయ్య, శశికళ, చంద్రకళ, మహేశ్వరి, షమీనా బేగం, యాదమ్మ, సుజాత, రహిమ బేగం, ఫర్హాన బేగం పాల్గొన్నారు.




విద్యార్థులకు నేషనల్ మీన్స్ కమ్‌మెరిట్ స్కాలర్ షిప్ బుక్స్ అందజేస్తున్న దృశ్యం

## మహబూబ్‌నగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎమ్మెస్సార్



శంకుస్థాపన చేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎం.ఎస్.ఆర్

**మహబూబ్‌నగర్, అక్టోబరు14 ప్రభాతవార్త:** కాంగ్రెస్ హయాంలోనే మహబూబ్‌నగర్ పట్టణంలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయని, మహబూబ్‌నగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎం.సురేందర్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని వార్డు నెం.11లో పాత పాలమూరులోని నూతనంగా సీసీ రోడ్ల పనులకు మాహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం పాత పాలమూరు కాలనీలో పర్యటించి కాలనీ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, మాజీ కౌన్సిలర్లు సంగీత శంకర్, శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు ఏర్పుల నాగరాజు, టి.రమేష్ బాబు, టీ.నాగయ్య, పి.రాజు, విష్ణు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

**మద్దూరు, అక్టోబరు 14 ప్రభాతవార్త :** మద్దూరు, కొత్తపల్లి మండలాలలో ఈనెల అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు పశువులకు ఆవులు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయబడతాయని పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల వైద్యాధికారి డా. విశాల, డా. సబిత, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పశు వైద్య సిబ్బంది ప్రతిరోజు ఉదయం 8 గం.ల నుండి వివిధ గ్రామాలకు వచ్చి టీకాలు వేస్తారని రైతులు తమ పశువులను మేతకు ఉదయమే విడిచి పెట్టకుండా టీకాలు వేయించాలని కోరారు.

## ఎస్పీని సన్మానించిన బిజెపి జిల్లా లీగల్ సెల్ నాయకులు



ఎస్పీని సన్మానిస్తున్న బిజెపి జిల్లా లీగల్ సెల్ నాయకులు

**నారాయణపేట టౌన్, అక్టోబరు 14 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా నూతన ఎస్పీ డా. జి.వినీత్‌ను మంగళవారం నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ నందు నామాజీ ఎస్పి శాలువాతో సన్మానించారు. జిల్లా లీగల్ సెల్ నాయకులు మదన్, భరత్ కుమార్ పాల్గొన్నారు.

## రాంరెడ్డి మరణం తీరని లోటు

■ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంతాపం ■రాంరెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే



రాంరెడ్డి భౌతిక కాయం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

**జడ్చర్ల, (మిడ్జిల్), అక్టోబరు 14 ప్రభాతవార్త:** మిడ్జిల్ మండలంలోని వేలుగొమ్ముల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు యెన్నం రాంరెడ్డి గారు అనారోగ్యంతో మృతి చెందడంతో, జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్‌రెడ్డి వారి నివాసానికి చేరుకుని ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ,యెన్నం రాంరెడ్డి పార్టీ పట్ల నిబద్ధతతో, క్రమశిక్షణతో పనిచేసిన సీనియర్ నాయకులు. ఆయన పార్టీ కోసం చేసిన కృషి చిరస్మరణీయం. ఆయన మరణం కాంగ్రెస్ కుటుంబానికి తీరని లోటు," అని అన్నారు. తరువాత ఆయన యెన్నం రాంరెడ్డి అంతిమయాత్రలో పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఎంపీ డీకే అరుణమ్మ చిత్రపటాలకు క్షీరాభిషేకం



**ధన్వాడ, అక్టోబరు 14 ప్రభాతవార్త :** ధన్వాడ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ధనధాన్య కృషి యోజన పథకాన్నికి దేశవ్యాప్తంగా ఎంపికైన వంద జిల్లాలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నారాయణపేట, గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలను ఎంపిక చేశారు. ఈ పథకం కింద ఎంపికైన జిల్లాల అభివృద్ధికి ఏడాదికి 240 కోట్లు, ఆరు సంవత్సరాలకు 1440 కోట్లు కేటాయించనున్నారు. రైతుల కోసం వ్యవసాయ అభివృద్ధికి ఈ పథకం దోహదపడుతుందని, అధునాతన వ్యవసాయ పరికరాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. నరేంద్ర మోడీకి, డీకే అరుణమ్మకు కృతజ్ఞతలు తెలుపుతూ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సుంకు ఉమేష్, జెట్రం గోపి, మాకం సురేందర్, కేంచ ఉదయభాను, శివరాజు, రాఘవేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడులు

**ధన్వాడ, అక్టోబరు 14 ప్రభాతవార్త:** ధన్వాడ మండలంలోని కంసాన్‌పల్లి గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం కొంతమంది పేకాట ఆడుతున్నారన్న ముందస్తు సమాచారం మేరకు ధన్వాడ పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. 6 గురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి రూ.8200లు, 05 బైక్‌లు, 06 సెల్ ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకుని ఆరుగురు వ్యక్తులపై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ధన్వాడ ఇంచార్జ్ ఎస్సై సురేష్ తెలిపారు.



పేకాట రాయుళ్లను అరెస్టు చేసిన పోలీసులు

# ఎంఎస్ఎన్ అధినేతకు డాక్టరేట్

**సామాన్యుడి నుంచి అసామాన్యుడిగా ఎదిగి**
**నిబద్ధతకు మారుపేరుగా నిలిచి ఒదిగి**
**గవర్నర్ చేతుల మీదుగా అందుకోనున్న సత్యనారాయణ రెడ్డి**



ఎం. సత్యనారాయణ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 14 ప్రభాతవార్త:** ఆ కుటుంబం పేరు తెలియని వారు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉండరు అంటే అతిశయోక్తి కాదు.ఉపాధి ఉద్యోగం కోసం ఆ ఇంటిని తడితే కాదు. లేదు.. అని అన్న మాట వినని వారు ఒక్కరు కూడా ఉండరంటే నమ్మశక్యం కాదేమో.. కానీ ఇది అక్షరాల నిజం.. ప్రపంచ ధనవంతులలో ఒకరిగా నిలిచి.. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే వారి మనస్తత్వం జీవన విధానం ఆదర్శనీయం.. ఉమ్మడి పాలమూరు జిల్లాకు వన్నె తెచ్చి.. పాలమూరు యువతకు ఉపాధి కల్పించి అండగా నిలిచిన మన్నే సత్యనారాయణ రెడ్డికి పాలమూరు విశ్వ విద్యాలయం మొట్ట మొదటి గౌరవ డాక్టరేట్‌ని ప్రకటించింది. మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలం గురుకుంట గ్రామంలో సోమేశ్వరమ్మ అచ్చమ్మ దంపతుల ఆరుగురి సంతానంలో సత్యనారాయణ రెడ్డి నాలుగో సంతానం. ఈయన తన పాఠశాల విద్యను నవాబుపేట, ఇంటర్మీడియట్ మహబూబ్ నగర్ బాలుర జూనియర్ కళాశాల, డిగ్రీ ఎంబీఎస్ కళాశాలలో పూర్తి చేశాడు. ఎస్వీ యూనివర్సిటీలో ఫిజికల్ ఆంత్రోపాలజీ, ఉస్మానియా యూనివర్సిటీలోకెమిస్ట్రీ సబ్జెక్టుతో పీజీ పూర్తిచేసి,అక్కడే పీహెచ్‌డీ చేసి డాక్టరేట్ పొందారు. అనంతరం ఆయన రెడ్డి లాబరేటరీస్ లో జనరల్ మేనేజర్‌గా చేరిన తన ప్రత్యేకతను చాటుకున్నారు. 2003లో ఎంఎస్ఎన్ లాబరేటరీస్ ను స్థాపించి అనతి కాలంలోనే సంస్థను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా చేసి.. వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా చేశారు. నిబద్ధత, నిరాడంబరతకు మారుపేరుగా నిలిచి పలు సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉమ్మడి పాలమూరు జిల్లాకు మాత్రమే కాకుండా.. తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచ వ్యాప్తంగా వన్నెతెచ్చిన.. మన్నేకు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసేందుకు పాలమూరు విశ్వవిద్యాలయం అధికారులు నిర్ణయించారు. ఈనెల 16న పాలమూరు విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా,వాయిస్ ఛాన్సలర్ హోదాలో హాజరు కానున్న రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా అవార్డు ప్రధానం జరగనుంది. పాలమూరు విశ్వవిద్యాలయం ప్రధానం చేసే మొట్ట మొదటి గౌరవ డాక్టరేట్ సత్యనారాయణ రెడ్డికి దక్కడం పట్ల ఉమ్మడి పాలమూరు జిల్లా మేధావులు, విద్యావేత్తలు, పలు సంఘాల నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మక్తల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన విద్యార్థులు

**ప్రజలకు పోలీసుల సేవలు, ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రాముఖ్యత**
**పోలీస్ విధులపై అవగాహన కల్పించిన మక్తల్ సిఐ రామ్‌లాల్**



విద్యార్థులతో మాట్లాడుతున్న సిఐ



**మక్తల్ టౌన్, అక్టోబరు 14 ప్రభాతవార్త:** మాగనూరు మండలం నేరడగం గ్రామంలోని శ్రీ సిద్ధ లింగేశ్వర విద్యాలయం విద్యార్థులు మంగళవారం మక్తల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్శనలో విద్యార్థులకు పోలీస్ శాఖ దినచర్య, విధులు, పని తీరు, పోలీస్ స్టేషన్లో జరిగే వివిధ కార్యకలాపాలు విద్యార్థులకు వివరించారు. వైర్లెస్ సెట్‌ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్, ఎఫ్ఐఆర్, రిజిస్ట్రేషన్ విధానం, పహారా డ్యూటీలు, సీసీ కెమెరాల పనితీరు, సీసీ కెమెరా మానిటరింగ్ సిస్టమ్, డయల్ 100 సేవలు, మహిళా భద్రత చర్యలు, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారులకు రిసెప్షన్ లో ఏ విధంగా రిసీవ్ చేసుకుంటారు, పోలీస్ చట్టాలపై అవగాహనతదితర అంశాలను ప్రాక్టికల్‌గా చూపించి సిఐ రామ్‌లాల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. సిఐ మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు ఎలాంటి వేగవంతమైన చర్యలు తీసుకుంటారో, ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించే విధానం, సంఘటన స్థలానికి చేరుకో వడం, సహాయక చర్యలుతీసుకోవడం వంటి అంశాలపై విద్యార్థుల కు అవగాహన కల్పించారు. అలాగే ఫ్రెండ్లీ పోలీసింగ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో పోలీసుల పట్ల విశ్వాసం పెంపొందించడం, చిన్నా రుల్లో చట్టం పట్ల అవగాహన పెంచడం ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు లేదా గ్రామ ప్రజలు ఎటువంటి అనుమానాస్పద సంఘటనలు గమనించినా, అపరిచితులను చూసిన ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో మహిళ ఎస్సై రేవతి, మక్తల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాణాలు కోల్పోతున్నాం..

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి గత మార్చిలో ప్రభుత్వం రూ.20 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ జీవో విడుదల చేయడం జరిగింది. అనంతరం ఇంకా బ్రిడ్జికి నిర్మాణానికి సంబంధించి టెండర్ ప్రక్రియనే పూర్తి కాకపోవటంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. దుందుభి నది అవతలి భాగంలో రైతులకు సంబంధించిన దాదాపు 1500 ఎకరాలకు పైగా వ్యవసాయ భూములు ఉండటం మూలంగా నదీ ప్రవాహం కారణంగా వ్యవసాయ పనులు చేసుకోలేని దుస్థితి నెలకొందని ఆవేదన చెందుతున్నారు. అదేవిధంగా సిర్సవాడ కాలనీకి సంబంధించి కాలనీవాసులు గ్రామానికి గత మూడు నెలలుగా రాకపోకలు నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నది దాటే క్రమంలో గత మూడు సంవత్సరాల లోపే ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడంతో పాటు అనేక మందికి తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి దుందిభి నదిలో హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకొని ముందుకెళ్లాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎంపీడీఓ ధనుంజయ గౌడ్ బదిలీ

**ఊట్కూర్, అక్టోబరు 14 ప్రభాతవార్త:** జిల్లా అభివృద్ధి, గ్రామీణ ప్రాజెక్టుల సమర్థవంతమైన అమలును దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఇటీవల ఎంపీడీఓ ధనుంజయ గౌడ్ బదిలీ ఆదేశాలు జారీ చేశారు. ధనుంజయగౌడ్ ఇప్పుడు కొత్త మండలంలో బాధ్యతలు స్వీకరించి, గ్రామీణాభివృద్ధి, విద్యా, ఆరోగ్య, మున్సిపల్ కార్యక్రమాల సమగ్ర అమలుకు పూర్వప్రణాళికను సమీక్షించి ముందడుగు వేయనున్నారు. బదిలీ ద్వారా ఎంపీడీఓల పనితీరు మరింత సమర్థవంతంగా ఉండేలా చూసుకోవడం లక్ష్యంగా ఉంది. మండలాల ప్రజల సమస్యలపై ప్రత్యక్ష దృష్టి పెట్టి, ప్రాజెక్టుల సమయపూర్వక అమలు ద్వారా గ్రామీణాభివృద్ధిని మెరుగుపరచడానికి ధనుంజయగౌడ్ కొత్త బాధ్యతలతో సజాగ్రతగా వ్యవహరించనున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పనిచేయాలని వారికి సూచించారు. ఇందిరమ్మ లబ్ధిదారుల నుంచి ఎవరైనా డబ్బు ఆశించినట్లు తెలిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కొన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కీ డబ్బులు అడిగినట్లు తెలుస్తుందని అలా చేస్తే చర్యలు తప్పవని అన్నారు.అదేవిధంగా ఇరిగేషన్ అధికారులు,ఎంపీడీఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణతో పాటు హౌసింగ్ డిఇ హరినాయక్, ఎంపిడిఓ మోహన్‌లాల్, వెంకటయ్య, నాయకులు లచ్చునాయక్, మల్ రెడ్డి వెంకట్‌రెడ్డి, కాశన్న యాదవ్, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపి రెడ్డి రమేష్ రెడ్డి, చిన్న నీటి పారుదల శాఖ అధికారులు, శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను యాజమాన్యాలు ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవు

■ వీసీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క





జిల్లా కలెక్టర్లతో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**వనపర్తి, అక్టోబరు 14 ప్రభాతవార్త:** జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో చదువుకుంటున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు యాజమాన్యాలు ఇబ్బందులు పెడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ఫీజు రీయింబర్స్మెంట్, విద్యార్థులు వారి తల్లిదండ్రులకు యాజమాన్యాల ద్వారా కల్పిస్తున్న సమస్యల పై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యా శాఖ, వివిధ సంక్షేమ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆయా జిల్లాలలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ పాఠశాలలకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, యాజమాన్యాలు కల్పిస్తున్న ఇబ్బందులపై అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం తరపున ఎస్సీ, ఎస్టీలలోని బెస్ట్ విద్యార్థులను బెస్ట్ అవైలబుల్ స్కూల్‌కు ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి నిబంధనలకు అనుగుణంగా పంపించడం జరుగుతుందని అలాంటప్పుడు ఫీజు రీయింబర్స్మెంట్ కొంత ఆలస్యం అయినంత మాత్రాన విద్యార్థులకు పాఠశాలలకు రానివ్వకుండా ఇబ్బందులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్లు ప్రభుత్వ నిబంధనలు అనుసరించి ఇబ్బందులు కల్పించే పాఠశాల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు క్లియర్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని ఈ పరిస్థితుల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ విద్యార్థులకు లేదా వారి తల్లిదండ్రులకు గానీ పాఠశాల యాజమాన్యాల నుండి ఇబ్బందులు సృష్టించడానికి వీలు లేదని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఎస్సీ విద్యార్థులకు (6) బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు, ఎస్టీ విద్యార్థులకు (2) బెస్ట్ అవైలబుల్ పాఠశాలలతో ఒప్పందం చేసుకొని విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికే పాఠశాల యాజమాన్యాలతో మాట్లాడటం జరిగిందని, విద్యార్థులు అందరూ పాఠశాలల్లో చదువుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాల యాజమా న్యాలు విద్యార్థులకు ఇబ్బందులు సృష్టిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, పిడి డిఆర్‌డిఓ ఉమాదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మల్లికార్జున్, మైనారిటీ సంక్షేమశాఖ అధికారి అఫ్జలుద్దీన్, బిసి సంక్షేమశాఖ అధికారి ముజాహిద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవకుడు ఎర్రశేఖర్

◆ భూకబ్జాలలకు పాల్పడలేదు..
◆ ప్రజలను భయభ్రాంతలుకు గురిచేయలేదు..
◆ పేదల భూములను లాక్కోలేదు..
◆ తనకు రాజకీయ భవిష్యత్తు ఉండదనే విమర్శలు
◆ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డిపై బీసీ సంఘం నేతల విమర్శ



మాట్లాడుతున్న బీసీ సంఘం నేతలు

**జడ్చర్ల, అక్టోబరు14,ప్రభాతవార్త:** నిస్వార్థ సేవకుడు ఎర్రశేఖర్ భూకబ్జాలలకు పాల్పడలేదని, ప్రజలను భయభ్రాంతలుకు గురి చేయలేదని, పేదల భూములను లాక్కోలేదని, ఇసుక మాఫియాకు సహకరించలేదని, తనకు రాజకీయ భవిష్యత్తు ఉండదనే ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఎర్రశేఖర్‌పై విమర్శలు చేస్తున్నారని బీసీ సంఘం నేతలు మండిపడ్డారు. జిల్లా వ్యాప్తంగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్‌పై ప్రస్తుత ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి వ్యక్తిగత ఆరోపణలు చేయడం పట్ల సర్వత్రా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఎర్రశేఖర్ పబ్బండ వర్గాల ఆశాజ్యోతి అని, ఎలాంటి మచ్చలేని నాయకుడని, ఆజాత శత్రు వుగా పేరుగాంచినవాడని, అలాంటి గొప్ప ప్రజా నేతను ఫ్యాక్షనిస్టుగా అభివర్ణిస్తూ అగ్రకుల అహం కారంతో అనిరుద్‌రెడ్డి ఆరోపణలు చేయడాన్ని తాముతీవ్రంగా ఖండిస్తున్నామని జడ్చర్లకు చెంది న పలు ప్రజా సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్ లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అనిరుద్ రెడ్డి వ్యాఖ్య లను తీవ్రంగా ఖండించారు. ఈ విలేఖరుల సమావేశంలో బీసీ జాగృతి సేన అధ్యక్షుడు బి.కృష్ణ యాదవ్,ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు బి.నర్సింహులు ముదిరాజ్, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకుడు సి.రవి నాయక్ లు మాట్లాడారు. ఎర్రశేఖర్ ఎమ్మెల్యేగా నియోజకవర్గంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కోసం నిస్వార్థంగా ప్రజాసేవ చేశారని, ఆయన ఎమ్మెల్యేగా ఎన్నడూ కూడా ఫ్యాక్షనిస్టుగా వ్యవహరించలేదని భూకబ్జాలకు, హత్యా రాజకీయాలకు పాల్పడలేదని, అలాంటి ఉత్తమ వ్యక్తి నుండి తనకు ప్రాణహాని ఉంటుందని అనిరుద్ రెడ్డి పేర్కొనడం శోచనీయంగా ఉందని వారన్నారు. నియోజకవర్గంలో అత్యంత ప్రజాధరణ కలిగిన ఎర్రశేఖర్ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరితే తనకు రాజకీయ భవిష్యత్తు ఉండదనే భయంతోనే, ఆయనను పార్టీలోకి రాకుండా ఎమ్మెల్యే అడ్డుకట్ట వేస్తున్నారని వారు విమర్శించారు. ప్రస్తుతం దేశంలో ఉన్నది రాచరిక వ్యవస్థ కాదని, ప్రజా స్వామ్య దేశంలో ఇష్టం వచ్చిన పార్టీలో చేరే హక్కు ప్రతిపౌరుడికి ఉంటుందనివారు అన్నారు. ఇష్టానుసారంగా అసత్య ఆరోపణలు చేసిన అనిరుద్ రెడ్డి వెంటనే తన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని, అలాగే మీడియా ముఖంగా ఎర్ర శేఖర్ కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని వారుహెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో చారి, నిరంజన్, నర్సింగ్, అనిల్, వెంకటేష్, పర్వవేది,గుండు వెంకటేష్, సత్యం పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి

**- ఎర్రశేఖర్ పై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం**
**- బీసీ సమాజ్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్**



**మహబూబ్‌నగర్, అక్టోబరు14,ప్రభాతవార్త:** బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖరు తిరిగి కాంగ్రెస్ లోకి తీసుకుంటున్నారన్న సమాచారం పై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలలో తీవ్రంగా ఖండించారు. ఫ్యాక్షనిస్ట్ అంటూ సర్పంచ్ పదవి కోసం సొంత తమ్ముడిని చంపిన వ్యక్తి అని సంచులు మోసే వాళ్లు మా పార్టీకి అక్కరలేదంటూ రకరకాల అసభ్యకర వ్యాఖ్యలను ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీలో చాలామంది రెడ్డిలు మాత్రమే ఫ్యాక్షనిస్టులు ఉన్నారని వారు రాయలసీమ ప్రాంతంలో చూశామని తెలంగాణలో ఇటువంటి సంస్కృతికి తావు లేదని కానీ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. 3 సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఎర్ర శేఖర్‌ను ఇలాంటి దుర్భాషలవడం తగదని రాజకీయాలను రాజకీయంగా చూసుకోవాలని కానీ వ్యక్తిగత విషయాలతో సమాజాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ఎమ్మెల్యే మాట్లాడడం విడ్డూరంగా ఉందని కోర్టులు, చట్టాలు తమ పని తాము చేస్తాయని ఆయన అన్నారు.బీసీల ఎదుగుదలను చూడలేని అగ్రవర్ణ ఎమ్మెల్యే, భవిష్యత్తులో తనకు ఎక్కడ పోటీ అవుతాడని భయంతో ఇలా మాట్లాడుతు న్నాడని ఈరోజు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీ భావజాల వ్యాప్తి బలంగా ఉన్నందున రేపు జరగబోవు ఏ ఎన్నికలైనా బీసీలే గెలవడం ఖాయమని శ్రీనివాస్‌సాగర్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఒక్కడి సొంతంకాదని అధిష్టానం అన్ని రకాలుగా ఆలో చించే సరైన నిర్ణయం తీసుకుంటుందని మీరు ముందే భయపడి ఇలాంటి వ్యాఖ్యలు మాట్లాడుతుంటే బీసీ సమాజం చూస్తూ ఊరుకునే పరిస్థితులో లేదని సరైన సమయంలో తగిన గుణపాఠం చెబుతామని భవిష్యత్తులో మళ్లీ ఇటువంటి మాటలు, భాషను ఉపయోగిస్తే బీసీ సమాజం మొత్తం నిన్ను రాజకీయంగా ఎదుగుదల లేకుండా చేస్తామన్నారు.

## సమాజ అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

**ఉపకులపతి ఆచార్య జిఎన్ శ్రీనివాస్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 14 ప్రభాత వార్త:** పాలమూరు యూనివర్సిటీలో గత వారం రోజులుగా ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 అండ్ 8ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ముగింపు వేడుకలు మంగళవారం స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య జిఎన్ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని, ప్రార్థించే పెదవుల కన్నా సహా యం చేసే చేతులు మిన్న అని, జాతీయ సేవా పథకం ద్వారా సమాజంలో ఎలా మెలగాలో తెలుస్తుందని, యూనివర్సిటీలో అన్ని ప్రాంతాలలో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం నిర్వహించడం గొప్ప విషయమని, జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థులలో మనో ధైర్యము, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్యపూస రమేష్ బాబు మాట్లాడుతూ ఏదైనా ఒక మంచి పని ఒక్కరితోనే మొదలవుతుందని, అది సమాజం మొత్తం వ్యాప్తి చెందుతుందని, కాన్వొకేషన్‌కు ముందు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తమ పాత్ర పోషించడం చాలా ఆనందదాయకమని అన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా.చంద్ర కిరణ్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. ప్రవీణ, ప్రోగ్రాం అధికార డా. ఎస్ రవికుమార్, డా. జ్ఞానేశ్వర్, ఎస్ఎస్ వాలంటీర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.